ప్రజావాణికి 59 ఫిర్యాదులు

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఇతర అధికారులు

మేడ్చల్, నవంబరు 4 : ప్రజావాణికి 59 ఫిర్యాదులు వచ్చాయి. అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు 59 మంది తమ సమస్యలపై అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టరేట్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. అంతేగాకుండా తీసుకున్న చర్యలను ఆన్‌లైన్ పోర్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) రాధికా గుప్తా, డీఆర్‌వో హరిప్రియ, జిల్లా న్యాయ అధికారి చంద్రావతి, వివిధ శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కాప్రాసర్కిల్ కార్యాలయంలో..

కాప్రా : సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ విభాగాలకు సంబంధించి నాలుగు ఫిర్యాదులందాయి. టౌన్‌ప్లానింగ్ విభాగానికి రెండు, శానిటేషన్, రెవెన్యూ విభాగాలకు సంబంధించి ఒక్కో ఫిర్యాదు అందినట్లు సర్కిల్ అధికారులు తెలిపారు. డీసీ జగన్ ఉన్నారు.

నీటి సమస్యలు రాకుండా చర్యలు

సంజయ్‌గాంధీనగర్‌లో పవర్ బోర్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

మల్కాజిగిరి, నవంబర్ 4: ప్రజలకు నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకంటున్నామని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. సోమవారం ఉప్పర్‌గూడ సంజయ్ గాంధీనగర్‌లో పవర్ బోర్‌ను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని పవర్ బోర్లను అధికారులతో తనిఖీ చేయించి అవసరమైన వాటికి మరమ్మతులు చేయిస్తామని, మరి కొన్ని పవర్ బోర్‌లు వేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమేశ్‌సింగ్, అబ్దుల్ మజీద్, మధుగౌడ్, కిశోర్, అరుణ్, బాలయ్య, చంద్రయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

తాగు నీటి సమస్య నివారణకు చర్యలు

డబుల్ బెడ్‌రూమ్ సొసైటీలో తాగునీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, నవంబర్ 4 : కాలనీలలో తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ జైతన్యనగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ సొసైటీలో పూర్తి చేసుకున్న మంచినీటి పైపు లైన్ నీటిని కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులతో మాట్లాడి ఎప్పటి కప్పుడూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కాలనీలలో ఎంటాంటి సమస్యలున్నా కార్పొరేటర్ దృష్టికి తీసుకు రావాలని కాలనీవాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జి. శ్రీనివాస్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, జలమండలి మేనేజర్ వేణుగోపాల్, మేడ్చల్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి మునిగంటి రాంప్రదీప్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ఏఎస్‌రావు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి..

కాప్రా : డాక్టర్ ఏఎస్‌రావు జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా సర్కిల్‌లో ఏఎస్‌రావు జయంతిని పురస్కరించుకొని డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక, విజ్ఞాన దర్శిని, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూపు ఆధ్వర్యంలో 40 రోజుల పాటు నిర్వహించిన విజ్ఞానోత్సవాల ముగింపు వేడుకలు సౌత్‌కమలానగర్‌లోని స్థానిక వెల్ఫేర్ అసోసియేష న్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక అధ్యక్షుడు జి. యాదగిరిరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి

● ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. శాస్త్రవేత్తగా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఏఎస్‌రావు చేసిన కృషి అభినందనీయమనీ అన్నారు. విద్యార్థులు, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోలని అన్నారు. విజ్ఞానోత్సవాలల్లో భాగంగా ఏఎస్‌రావు జీవిత చరిత్రపై రూపొందించిన బయోపిక్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞానోత్సవాల సందర్భంగా డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతంపై వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్తరా మారావు, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు రమేశ్, స్ఫూర్తి గ్రూప్ రుక్మయ్య, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవరెడ్డి, మాజీ కౌన్సిలర్ సీహెచ్. లీలావతి, ఎస్ఎఫ్ఐ శ్యామ్, సంతోష్, గగన్‌కుమార్ పాల్గొన్నారు.

బహుమతులు గెల్చుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

సీసీ కెమెరాలకు విరాళాలు ఇవ్వడం అభినందనీయం



సీఐ వెంకటయ్యకు రూ.75వేలు అందిస్తున్న నూకలగూడెం సత్తిరెడ్డి, చిన్నపరెడ్డి

కీసర, నవంబర్ 4: దాతలు ముందు కొచ్చి సీసీ కెమెరాల కోసం విరాళాలు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని కీసర సీఐ వెంకటయ్య తెలిపారు. కీసర మండల కేంద్రానికి చెందిన నూకలగూడేం సత్తిరెడ్డి, చిన్నపరెడ్డిలు శ్రీ సాయి రామ్ పౌల్ట్రీ ఇండస్ట్రీస్ అండ్ ఎస్ఎల్‌పీ ఇన్‌ఫ్రా అండ్ డెవలపర్స్ పేరు మీద కీసర సీఐకి రూ.75వేల చెక్కును అందజేశారు. కీసర మండల కేంద్రంలో 95 సీసీ కెమెరాలు చెడిపోయాయని వాటి మరమ్మతుల కోసం ఈ డబ్బులు ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా కీసరలోని ప్రతి ఏరియాల్లో చెడిపోయిన సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర ఎస్సై వెంకటేశ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో విజయకుమారి, ఎంఈవో వసంతకుమారి

శామీర్‌పేట, నవంబర్ 4 : విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా విద్యాధికారి విజయకుమారి అన్నారు. ఈ నెల 1వ తేదిన గచ్చిబౌలిలోని సీసీఆర్‌టీ కేంద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ పోటీల్లో గ్రూప్ డ్యాన్స్ విభాగంలో తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరుచగా కన్సోలేషన్ బహుమతి సాధించారు. ఈ విద్యార్థులను సోమవారం డీఈవో విజయకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు (ఎంఈవో) వసంతకుమారి అభినందించారు. ఉపాధ్యాయులు అన్నపూర్ణ, తిరుమలేశ్, పద్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఎయిడ్స్‌పై అవగాహన

ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న వైఆర్‌జీ కేర్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రాంరెడ్డి

కీసర, నవంబర్ 4: ప్రతి విద్యార్థి ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని వైఆర్‌జీ కేర్ స్వచ్ఛంద సంస్థ లింక్ వర్కర్స్ టీం ప్రాజెక్ట్ జిల్లా కోఆర్డినేటర్ టి. రాంరెడ్డి అన్నారు. కీసరగుట్టలోని తెలంగాణ గురుకుల జూనియర్ కళాశాలలో ఎచ్ఐవీ ఎయిడ్స్, క్షయ వ్యాధి, సుఖ వ్యాధుల గురంచి వైఆర్‌జీ కేర్ స్వచ్ఛంద సంస్థ లింక్ వర్కర్స్ టీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యక్తులతో లైంగిక, సెక్సువల్ సంబంధాల వల్ల ఎచ్ఐవీ వచ్చే అవకాశం ఉందని, పెళ్లికి ముందు ఎవరూ సెక్సువల్ సంబంధాలు పెట్టుకోవద్దని తెలిపారు. ఎచ్ఐవీ ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని, అది అంటించుకునే వ్యాధి అని అందుకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎచ్ఐవీ వచ్చిన వ్యక్తితో కలిసి కూర్చున్నా, కలిసి మాట్లాడినా ఎచ్ఐవీ రాదని అన్నారు. క్షయ వ్యాధి అంటువ్యాధి అని కంటిన్యూగా 15 రోజుల పాటు దగ్గు ఉంటే వెంటనే దవాఖానకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ దవాఖానలో ఉచితంగా క్షయకు సంబంధించిన పరీక్షలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, హెల్త్ అసిస్టెంట్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఇరుముడి పూజ

జడ్చర్లలో నిర్వహించిన అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యేలు మాల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 4: అయ్యప్ప స్వామి దీవెనలు అందరికీ ఉంటాయని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం జడ్చర్లలో హరికృష్ణ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఇరిముడితో శబరిమలై యాత్రకు బయలు దేరుతూ నిర్వహించిన పూజలో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు.

జిల్లా క్రీడలలో ఏదులాబాద్ విద్యార్థుల ప్రతిభ

జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఏదులాబాద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనపర్చారు. అక్టోబర్ 23న జిల్లాలోని కుశాయిగూడ జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ పోటీలలో ఏదులాబాద్ పాఠశాల విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి మొదటి, రెండవ స్థానాలను కైవసం చేసుకొని బహుమతులను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పీఈటీ లక్ష్మి, హెచ్ఎం రాములు, ఉపాధ్యాయులు విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు.

– ఘట్‌కేసర్, నవంబర్ 4

విశిష్ట ఎండీ శ్రీనివాసరాజు జన్మదిన వేడుకలు

విశిష్ట రియల్ ఎస్టేట్ సంస్థ ఎండీ శ్రీనివాస రాజు జన్మదిన వేడుకలు హబ్సిగూడలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, జంగయ్య, సతీశ్, గౌరిపతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

–ఉప్పల్, నవంబర్ 4

సమగ్ర సర్వేపై శిక్షణ

కుటుంబ సర్వేపై శిక్షణ ఇస్తున్న అధికారి బాలమణి, కమిషనర్ వెంకటగోపాల్

శామీర్‌పేట, నవంబర్ 4 : శిక్షణ శిబిరంలో అన్ని విషయాలు తెలుసుకోవాలని జిల్లా గణాంకాధికారి బాలమణి అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ సమావేశ మందిరంలో సోమవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై శిక్షణ శిబిరం నిర్వహించారు. సర్వేపై ప్రతి ఓక్కరు ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సర్వే పారదర్శంగా నిర్వహించి పూర్తి సమాచారాన్ని పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటగోపాల్, మేనేజర్ శ్రవణ్‌కుమార్, ట్రైనర్ వెంకటరాంరెడ్డి, సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

నర్సిరెడ్డికి శుభాకాంక్షలు

తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడిగా ఎంపికైన టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డిని కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ బీసీ సెల్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్ణం రాజేశ్, నేతలు టీజీకే మూర్తి, మధు పాల్గొన్నారు.

– మల్లాపూర్, నవంబర్ 4

PUBLIC NOTICE

Notice is hereby given that the property being a Residential Flat no 18 muncipal no. 1-146/3/S/18 in second floor of the plot no 6, having built up area of 500.00 sqft, along with undivided share OF LAND ADMEASURING 17.00Sq. yards or 14.21 Sq Mtrs, (out of total extent of 387.00 Sq. Yards or 323.53 Sq. Mtrs), in the Apartement by the name of VENGAMAMBA RESIDENCY, in Survey no. 67/1, situated at RTC Colony, Medchal Village and Muncipality, Medchal Mandal Medchal Malkajgiri Dist., there abouts belong to Mr RAYANI UDAY KIRAN KUMAR Son of RAYANI JAGAN aged about 33 years Occ: Business Residing at H.no: 5-12-156 Mangapuram H.B.Colony, Moula Ali Malkajgiri Mandal, Medchal Malkajgiri. And the said Mr RAYANI UDAY KIRAN KUMAR Purchased the said Flat under the 1) Sale Deed vide Doc No 2468/2022, Dt 17-02-2022, registered at office of Sub- Registrar Medchal (R.O) and Link document i.e., 2) Original Sale Deed Doc no 17890/2007, Dt. 07-12-2007, registered at SRO Medchal, with regarding to the above said flat my client was lost the said Doc while he was travelling by bike from his residence Mangapuram Moulaali to ECIL X Roads Kushaiguda. On Dt. 19-10-2024 at about 2:30 PM. The above said original Documents have fell down from the vehicle and the same are not Traceable, If anybody is in Possession of the Original Documents relating to the said property they are requested to hand over the same to the above address.

Sd/- **T. NITEEN (ADVOCATE),**
B.A. LLB., LLM., (IPR), (IPM),
A.P.1938/06,Plot No.5, Pullapalli Balaiah Complex, Vinayak Nagar, Beside Mee-Seva, Neredmet, Secunderabad. **Cell: 9246247819**

బీఆర్ నాయడిని కలిసిన గడ్డం రవికుమార్

తిరుమల తిరుపతి పాలకమండలి కమిటీ చైర్మన్ గా నియమించబడ్డ టీవీ 5 అధినేత బీఆర్‌నాయుడుని సోమవారం రాష్ట్ర యువ కాపు నాడు వైస్ ప్రసిడెంట్ గడ్డం రవికుమార్ కలిసి సన్మానించారు. పరిటాల సాంబశివరావు, కడ్తాల్ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

– రామంతాపూర్, నవంబర్ 4

నేడు ఆటో డ్రైవర్ల మహాధర్నా

మేడ్చల్, నవంబరు 4 : ఇందిరాపార్కు వద్ద మంగళవారం జరుగనున్న ఆటో డ్రైవర్ల మహాధర్నాను విజయవంతం చేయాలని బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్ జిల్లాలోని ఆటో డ్రైవర్లకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలుతో పాటు వారి సంక్షేమానికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

కీసరగుట్టకు పోటెత్తిన భక్తులు

కీసర, నవంబర్ 4: కార్తీక సోమవారం దృష్ట్యా తెల్లవారుజాము 3గంటల నుంచే శివ భక్తులు భారీ సంఖ్యలో కీసరగుట్టకు పోటెత్తారు. స్వామివారికి వేదపండితులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకంను నిర్వహించారు. భక్తులు కాశీవిశ్వేరాలయం, శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి, శ్రీ నాగదేవతలను దర్శించుకొని మొక్కులను తీర్చుకున్నారు.

శివలింగాలకు పూజలు..

కీసరగుట్టలో హనుమంతుడు విసిరేసిన శివలింగాలకు పాలు, పెరుగుతో ప్రత్యేక పూజ లను నిర్వహించారు. మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు. కీసరగుట్టకు విచ్చేసే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి సుధాకర్‌రెడ్డి తెలిపారు.

ఆకట్టుకున్న మాయాబజార్ నాటకం..

కీసరగుట్ట ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించిన మాయాబజర్ నాటకం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. శ్రీ వినాయక సురభి నాట్యమండలి వారు నిర్వహించిన నాటకాన్ని ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ, ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు.

శివలింగానికి పాలతో అభిషేకం చేస్తున్న భక్తులు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 4 : విద్యుత్ నిర్వహణ పనుల దృష్ట్యా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాలకు మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రాజేందర్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు..

బండ్లగూడ 11కేవీ ఫీడర్ల పరిధిలో బండ్లగూడ, విరాట్ కాలనీ, ఠాకూర్ కాలనీ, శ్రీరాంనగర్ కాలనీ, మోడీ అపార్ట్‌మెంట్స్, కేఎస్ఆర్ టౌన్‌షిప్, అరుంధతి కాలనీ, ప్రజా సాయి గార్డెన్, రామకృష్ణనగర్, సంతోష్‌నగర్, ఐకామ్ కంపెనీ, లక్ష్మీనగర్, వీకర్ సెక్షన్ కాలనీలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు.

మేడ్చల్ పరిధిలో..

మేడ్చల్ మండల పరిధిలోని వివిధ ప్రాంతాలకు మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు రూరల్ ఏఈ పవన్‌చందు ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 10.30 నుంచి 2.30 గంటల వరకు..

రేకుల బావి క్రాస్ రోడ్డు, గుబ్బా పరిశ్రమ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదు.

2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు..

రేకుల బావి, భారత్ పెట్రోల్ పంపు, డబిల్‌పూర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

డీఏఈకి రూ.157.51 కోట్ల డివిడెండ్ చెక్కు అందజేత

కాప్రా, నవంబర్ 4 : 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రికార్డు స్థాయిలో రూ.3100 కోట్ల టర్నోవర్ సాధించింది. ఈ మేరకు ఈసీఐఎల్ యాజమాన్యాన్ని, సీఅండ్ ఎండీ అనురాగ్‌కుమార్‌ను, సంస్థ ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ రక్షణ సంస్థకు చెందిన డీఏఈ సెక్రటరీ, ఏఈసీ చైర్మన్ ఏ.కే.మొహంతి అభినందించారు. ముంబైలో డీఏఈ హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఈసీఐఎల్ సంస్థ సీ ఎండీ అనురాగ్ కుమార్ డీఏఈ సెక్రెటరీ , ఏఈసీ చైర్మన్ ఏ.కే.మొహంతీకి 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.157.51 కోట్ల డివిడెండ్‌ను చెక్కు రూపంలో అందజేశారు. అంజలి సిన్హా జేఎస్, డీఏఈ అండ్ డైరెక్టర్ ఈసీఐఎల్, ఎస్.బి.జోషి తదితరులు పాల్గొన్నారు.



చెక్కు ను అందజేస్తున్న ఈసీఐఎల్ సీఎండీ అనురాగ్‌కుమార్

వైకుంఠధామాన్ని త్వరలోనే ప్రారంభిస్తాం

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత

ఉప్పల్, నవంబర్ 4 : చిలుకానగర్ డివిజన్‌లో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వైకుంఠధామం పనులను సోమవారం డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ పరిశీలించారు. అధికారులతో కలిసి పనులు పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆధునిక వసతులతో నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ కుమార్, ఏఈ వినీత్‌రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్‌రెడ్డి, కొకొండ జగన్, బాలకృష్ణ, మల్లికార్జున్‌నగర్ కాలనీ అధ్యక్షులు అశోక్‌చారి, బొల్లం లక్ష్మణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్ పాల్గొన్నారు.

మహిళా యూనివర్సిటీ వీసీని సత్కరించిన ఉద్యోగ నేతలు

వీసీకి సన్మానం

ఉప్పల్, నవంబర్ 4 : చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొ.సూర్యధనుంజయ్‌ను సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ ఎస్సీ, ఎస్టీ నాన్ టీచింగ్ అసియేషన్ అధ్యక్షుడు డా.బి.కుమార్, ప్రధాన కార్యదర్శి ఎల్.జూమ్‌లాల్ కలిసి సత్కరించారు. మహిళా సమస్యల పరిష్కారానికి చేయూతనందించాలని వారు కోరారు.

కీసరగుట్టలో మంత్రి కొండా సురేఖ పూజలు

కీసరగుట్టలో దీపోత్సవంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

కీసర, నవంబర్ 4: కార్తీకమాసం సందర్భంగా కీసరగుట్ట ఆలయంలో నిర్వహించిన సామూహిక దీపోత్సవం కార్యక్రమానికి రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ విచ్చేశారు. ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి కట్టా సుధాకర్‌రెడ్డి, వేదపండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. ముందుగా ఆమె శ్రీ రామలింగేశ్వరస్వామివారిని దర్శించుకొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణ మందిరంలో సామూహిక దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మాధవానంద సరస్వతి స్వామి, దేవాదాయ శాఖ కార్యదర్శి శలజారామయ్యర్, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజేందర్‌రెడ్డి, ఆర్డీవో సైదులు, కాంగ్రెస్ నేతలు వజ్రేశ్‌యాదవ్, సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, పలు ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ నేతలు, మండల నేతలు తరలివచ్చారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు అదృశ్యం

విక్రమ్ కుమార్‌శర్మ

జవహర్‌నగర్, నవంబర్ 4: జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆటో డ్రైవర్ అదృశ్యమయ్యాడు. సంతోష్‌నగర్‌లో ఉంటున్న విక్రమ్ కుమార్‌శర్మ ఆటో డ్రైవర్, ఈ నెల 3న ఆటో తీసుకుని బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అతని కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జమ్మయ్య

భిక్షాటనకు వెళ్లిన వ్యక్తి..

భిక్షాటనకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి జమ్మిగటడ్డలో చోటుచేసుకుంది. జమ్మిగడ్డ న్యూవిరాట్‌నగర్‌కాలనీలో ఉంటున్న దాసమైన జమ్మయ్య గత నెల 28న భిక్షాటన కోసమని ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా గాదె రాము

రామును సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

మేడ్చల్ కలెక్టరేట్, నవంబరు 4 : ఆర్యవైశ్య సంఘం దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా గాదె రాము ఎన్నికయ్యారు. మున్సిపాలిటీ పరిధిలోని సిద్దార్థనగర్‌లో సోమవారం నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షులుగా బోనుగుల లక్ష్మణ్‌రావు, చింతా కరుణాకర్, పూర్ణ చందర్, రాజా నాగేంద్ర, కోశాధికారిగా తొడుపునూరి వినేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మంచాల చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శిగా రమేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రమేశ్, కార్యవర్గ అధ్యక్షుడిగా ప్రవీణ్‌కుమార్, సలహాదారులుగా సారపు శ్రీనివాస్, నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా శివకుమార్, విజయ్‌కుమార్త గుప్తాలు ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య మహాసభ సభ్యత్వాల వైస్ చైర్మన్ కిరణ్‌కుమార్, జిల్లా పీఆర్‌వో కమిటీ చైర్మన్ రేణిగుంట మహేశ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రమేశ్ గుప్తా పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో వ్యక్తి మృతదేహం లభ్యం

ఘట్‌కేసర్, నవంబర్4: ఘట్‌కేసర్‌లోని అంబేద్కర్ నగర్